# ప్రెస్ నోట్

తేదీ: 12.07.2025

## "Operation Safe Campus Zone"

ఈరోజు విజయవాడ కమిషనరేట్ పరిధిలో "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమంలో భాగంగా ఈగల్ IGP శ్రీ ఆకే రవికృష్ణ., IPS గారు మరియు విజయవాడ కమిషనరేట్ డీసీపీ అడ్మిన్ శ్రీమతి సరిత., IPS గారు, ఆధ్వర్యంలో, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థా ఫార్మసీ కాలేజ్ మరియు నలందా స్కూల్ ప్రాంతాల్లో ఉన్న కిరాణా మరియు పాన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

- COTPA చట్టం 2003 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ మరియు ఈగల్ బృందాలు చేపట్టినటువంటి ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో స్కూల్ చుట్టుపక్కల 100 మీటర్ల దూరంలో ఉన్న అన్ని పాన్ షాపులను రాండమ్ గా చెక్ చేయడం జరిగింది.
- ఈ తనిఖీల సమయంలో అక్కడే అమ్ముతున్నటువంటి పొగాకు,తంబాకు, సిగరెట్ల పై చర్యలు తీసుకోవడం జరిగింది.
- గత వారం రోజుల్లో ఆరు వేల షాపులను తనిఖీ చేశాము ఏడు లక్షల 50 వేల రూపాయలు ఫైన్ జరిమాన విధించడం జరిగింది. అమ్మకందారులపై భవిష్యత్ లో అమ్మకుండా హెచ్చరికలు జారీ చేశాము.
- అదే విధంగా ఈ ఉద్యమంలో టీచర్స్ అందరూ భాగస్వాములు కావాలి, 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా సరే సిగరెట్, తంబాకు, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, కొనుగోలు, రవాణా జరుగుతున్నాయి, అనే సమాచారం ఉంటే కచ్చితంగా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేయండి. అదేవిధంగా యువతను విద్యాసంస్థలను కాపాడడం కోసం మన అందరం కలిసి పోరాడాలి.
- పొగాకుకు సంబంధించిన అమ్మకాలు ప్రత్యక్షంగా ప్రతి ఒక్కరు సమాచారం ఇచ్చి యువత భవిష్యత్తు కాపాడాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుతూ ప్రింట్ మీడియా కు విజ్ఞప్తి చేశారు.
- అనంతరం, సిద్ధార్థ ఫార్మసీ కాలేజ్‌లో జరిగిన డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల వ్యసనాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వాటి హానికర నష్టాలపై స్పష్టమైన సందేశం ఇచ్చారు. పాఠశాల మరియు కాలేజీల వద్ద డ్రగ్స్ రహిత విద్యా సంస్థల దిశగా ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు.

❖ ఈ ప్రోగ్రాం లో డ్రగ్స్ రహిత విద్యా సంస్థలకు ప్రధానంగా అందించిన సూచనలు:

1. అక్రమ వినియోగాన్ని నిరోధించేందుకు విద్యార్థులకు 100 మీటర్ల పరిధిలో వ్యాప్తి కలిగిన దుకాణాలపై నిఘా.

2. విద్యార్థులలో అవగాహన పెంచే డ్రగ్స్ వద్దు బ్రో వంటి  కార్యక్రమాలు.

3. తంభాకు, సిగరెట్,అమ్మకాలు,ఉత్పత్తులపై నిరంతర తనిఖీలు.

4. Eagle క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు .

5. తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్చలు.

6. టోబాకో రహిత విధ్యా సంస్థలు.

7. 1972  ఈగల్ కాల్ సెంటర్ సమాచారం ప్రకారం చట్టపరమైన చర్యలు.

ఈ చర్యలతో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఈగల్ ముందుకు వెళుతోంది.